# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 22-04-2016**

హైదరాబాద్ నగరంతో పాటు కరీంనగర్, ఖమ్మం పట్టణాల్లో నిర్మించతలపెట్టిన కొత్త పెద్దాసుపత్రుల నిర్మాణం రెండేళ్లలో పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల డిజైన్లు రూపొందించి, వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఆదేశించారు. కొత్త ఆసుపత్రుల నిర్మాణంపై శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సిఎం సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజెందర్, సీనియర్ అధికారులు రామకృష్ణ రావు, తివారి, సంతోష్ రెడ్డి, రమణి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గాంధి, ఉస్మానియా తరహాలో హైదరాబాద్ నగరంలో మొదటి దశలో మూడు పెద్దాసుపత్రులు నిర్మించాలని, ఒక్కో ఆసుపత్రిలో 750 పడకలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీటిలో 500 బెడ్స్ మల్టి స్పెషాలిటీ కోసం, 250 బెడ్స్ ను పిల్లలు, మహిళల కోసం కేటాయించాలని చెప్పారు. ఉస్మానియా ఆసుపత్రి టవర్స్ ను కూడా వెయ్యి పడకల సామర్థ్యంతో నిర్మించాలని చెప్పారు. కరీంనగర్, ఖమ్మంలో ఒక్కోటి 500 పడకల సామర్థ్యంతో నిర్మించాలని ఆదేశించారు. కొత్త ఆసుపత్రుల్లో 4,250 పడకల సామర్థ్యం వస్తుందని సిఎం అన్నారు. ఈ ఆసుపత్రుల నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని చెప్పారు. వ్యాప్కోస్ సాంకేతిక సహకారంతో డిజైన్లు రూపొందించాలని ఆదేశించారు. వీలైనంత త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు.

ఆర్థిక సహకారానికి ముందుకొచ్చిన రాబో బ్యాంకు

------------------------------------------------------------

తెలంగాణలో నిర్మించే కొత్త ఆసుపత్రుల నిర్మాణంలో భాగస్వాములు అయ్యేందుకు నెదర్లాండ్స్ కు చెందిన రాబో బ్యాంకు ముందుకు వచ్చింది. శ్రీలంకతో పాటు పలు ప్రాంతాల్లో పెద్దాసుపత్రులు నిర్మించిన అనుభవం

ఉన్న రాబో బ్యాంకు తెలంగాణ ఆసుపత్రుల నిర్మాణ వ్యయంలో, నిర్మాణంలో భాగం పంచుకుంటుందని సంస్థ ప్రతినిధులు చెప్పారు. రాబో బ్యాంకు వైస్ ప్రసిడెంట్ హాన్ బార్టెల్డ్స్ (Han Bartelds) నాయకత్వంలోని ప్రతినిధుల బృందం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ని కలిసి తమ సంసిద్ధత వ్యక్తం చేశారు.

**సిపిఆర్ఓ టు సిఎం**